# ఏపీకి తప్పిన ముప్పు..

మొదటి పేజి తరువాయి

దీని ప్రభావంతో రేపటి వరకు తీరం వెంబడి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణశాఖ తెలిపింది. అలాగే, వచ్చే మూడు రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. సముద్రం ఇంకా అలజడిగానే ఉండడంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీచేసింది. వాయుగుండం ప్రభావంతో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నిన్న కూడా భారీ వర్షాలు కురిశాయి. మరోవైపు, మంగళవారం నుంచి బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# అల్లు అర్జున్ కు బండి సంజయ్ సపోర్ట్

మొదటి పేజి తరువాయి

సంధ్య థియేటర్ వ్యవహారంలో రాజకీయ నేతలు కూడా రెండు పక్షాలుగా విడిపోయారు. అధికార కాంగ్రెస్ ఒకవైపు, విపక్షాలు మరోవైపు నిలిచాయి. తాజాగా, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ హీరో అల్లు అర్జున్ కు మద్దతు పలికారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తే... రేవంత్ రెడ్డి తెలుగు సినీ పరిశ్రమపై పగబట్టినట్టుగా ఉందని అన్నారు. పక్కా ప్లాన్ తో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం టాలీవుడ్ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర చేస్తోందనిని వ్యాఖ్యానించారు. "తొక్కిసలాట ఘటనలో సమస్య ముగిసిన తర్వాత నిన్న ఎంఐఎం సభ్యుడితో అసెంబ్లీలో ప్రశ్న అడిగించుకున్నారు. ఆ ప్రశ్నకు సమాధానమిస్తున్నట్టుగా... ఓ సినిమా స్థాయిలో కథ అల్లి మరీ, మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గుచేటు. ఎంఐఎం ఒక ఐరన్ లెగ్ పార్టీ... గతంలో ఆ పార్టీ బీఆర్ఎస్ తో అంటకాగి, ఆ పార్టీని నిండా ముంచింది. అలాంటి పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పట్టడం ఖాయం" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# ప్రజలపై రూ. 15,485 కోట్లు విద్యుత్ భారం వేసిన చంద్రబాబు : వైసీపీ మాజీ మంత్రులు

మొదటి పేజి తరువాయి

వైసీపీ మాజీ మంత్రులు ఆరోపించారు. ఈనెల 27న కరెంట్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నిర్వహిస్తున్న పోరుబాట పోస్టర్‌ను తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మేరుగ నాగార్జున , జోగి రమేష్ , వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే సర్దుబాటు చార్జీల భారం మోపిన కూటమి ప్రభుత్వం అసలు చార్జీల వసూలుకు రంగం సిద్ధం చేసుకుందని మండిపడ్డారు. వచ్చే ఏప్రిల్ 1 నుంచి కొత్త విద్యుత్ చార్జీలు అమలులోకి రానున్నాయని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రైతులకు 9 గంటల పాటు వ్యవసాయానికి పగటిపూట ఉచిత విద్యుత్‌ను అందించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 2 కోట్ల కుటుంబాలపై ఎలాంటి విద్యుత్ చార్జీల భారం లేకుండా టారిఫ్ ఆర్డర్‌ను అమలు చేసిందన్నారు. 2024-25 సంవత్సరానికి మూడు డిస్కంలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సబ్సిడీ రూ. 13,589.18 కోట్లను వైసీపీ ప్రభుత్వమే భరించి విద్యుత్ చార్జీలను పెంచాల్సిన అవసరం లేకుండా చేసిందని వివరించారు.

# రేవతి కుటుంబాన్ని నేను పరామర్శించా.. సీఎం రేవంత్ రెడ్డికి జగపతి బాబు క్లారిటీ

హైదరాబాద్ : సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణిస్తే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు జగపతి బాబు స్పందించారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించానని బయటపెట్టారు. కానీ ఈ విషయాన్ని తానెక్కడ పబ్లిసిటీ చేసుకోలేదని వివరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. " సినిమా షూటింగ్ ముగించుకుని ఊరి నుంచి రాగానే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లానని జగపతిబాబు ఆ వీడియోలో తెలిపారు. చికిత్స పొందుతున్న బాలుడి తండ్రి, సోదరిని పలకరించాలని అనిపించి అక్కడికి వెళ్లానని చెప్పారు. అందరి ఆశీస్సులతో త్వరగానే బాలుడు కోలుకుంటాడని వారికి భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. అందరికంటే ఎక్కువ ఎఫెక్ట్ అయ్యింది ఆ కుటుంబమే కాబట్టి తన వంతుగా సపోర్టు చేయాలని అనుకున్నానని తెలిపారు. కాకపోతే దాన్ని పబ్లిసిటీ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. అందుకే ఈ విషయం ఎవరికీ తెలియలేదని అన్నారు. దానిపై క్లారిటీ ఇచ్చేందుకే ఈ వీడియో పెడుతున్నానని చెప్పారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన విషయంలో సినీ ప్రముఖులపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. జైలు నుంచి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు సినిమా వాళు ఇంటి ముందు క్యూ కట్టారని మండిపడ్డారు. అల్లు అర్జున్‌కు కాళ్లు పోయాయా? చేతులు పోయాయా? కిడ్నీలు పాడయ్యాయా? ఎందుకు ఆయన్ను పరామర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఒక ప్రాణం పోతే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని మండిపడ్డారు. ఇది సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తర్వాత మంత్రులు, కాంగ్రెస్ నాయకులు కూడా సినీ ఇండస్ట్రీపై రెచ్చిపోయి కామెంట్లు చేశారు. ఈ క్రమంలోనే జగపతి బాబు క్లారిటీ ఇస్తూ వీడియో పెట్టడం గమనార్హం.

# భారత క్రికెటర్లలో... ఎవరెవరికి సొంత విమానాలు ఉన్నాయో తెలుసా?

మొదటి పేజి తరువాయి

కోట్లకు కోట్లు ఇస్తుంటారు. ఇలా కొందరు క్రికెటర్లు వందల కోట్ల ఆదాయం సంపాదించినట్టు జాతీయ మీడియా తేల్చింది. అందులో కొందరు సొంతంగా చిన్నపాటి జెట్ విమానాలు కొనుక్కున్నట్టూ గుర్తించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం... విరాట్ కోహ్లీ... ఇండియన్ క్రికెట్ లో విరాట్ కోహ్లీ స్థానమేంటో అందరికీ తెలిసిందే. ఆయనకు సొంతంగా ప్రైవేట్ జెట్ ఉంది. అన్ని రకాల సదుపాయాలతో ఉన్న ఈ విమానంలో ఫ్యామిలీతో కలసి టూర్లు వేస్తుంటారట. మహేంద్ర సింగ్ ధోనీ... క్రికెట్ లోని అన్ని ఫార్మాట్లలో భారత్ కు ప్రపంచ చాంపియన్ షిప్ సాధించి పెట్టిన మేటి క్రికెటర్ ఎంఎస్ ధోనీ. ఆయనకు ప్రైవేట్ జెట్ ఉందని జాతీయ మీడియా చెబుతోంది. కపిల్ దేవ్... భారత్ కు తొలిసారి వన్డే ప్రపంచకప్ అందించిన లెజెండరీ క్రికెటర్ ఈయన. ఆయనకూ ప్రైవేట్ జెట్ ఉందట. హార్దిక్ పాండ్యా... భారత క్రికెట్ అభిమానుల్లో హార్దిక్ పాండ్యా పేరు విననివారెవరూ ఉండరు. ఒక దశలో టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా ఉన్న పాండ్యాకూ సొంతంగా జెట్ విమానం ఉందని జాతీయ మీడియా చెబుతోంది. సచిన్ టెండూల్కర్... క్రికెట్ దేవుడిగా పేరు పొందిన అసాధారణ క్రికెటర్ సచిన్. భారత క్రికెట్ లోనే కాదు ప్రపంచస్థాయిలో ఎన్నో రికార్డులు ఆయన సొంతం. ధనిక క్రికెటర్లలోనూ ఒకరైన సచిన్ కు సొంతంగా విమానం ఉందట. వీళ్లు మాత్రమే కాకుండా... ఇంకా మరికొందరు క్రికెటర్లకు కూడా ప్రైవేటు జెట్ విమానాలు ఉన్నాయి. అయితే వారి వివరాలను ఇంకా గుర్తించాల్సి ఉందని జాతీయ మీడియా పేర్కొంది.

# అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి.. జూబ్లీహిల్స్‌లో టెన్షన్ టెన్షన్..

మొదటి పేజి తరువాయి




సంధ్య థియేటర్‌లో తోపులాట ఘటనకు, రేవతి మృతికి అల్లు అర్జున్ కారణమంటూ ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో అల్లు అర్జున్ ఇంటిముందు ఆందోళన నిర్వహించారు. ఇంటి లోపలకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. కొందరు దుండగులు అల్లు అర్జున్ నివాసంపై రాళ్లు విసిరారు. రేవతి చావుకు అల్లు అర్జున్ కారణమంటూ నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి తక్షణమే రూ.కోటి సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిరసనకారులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై పోలీసుల క్లారిటీ

డిసెంబర్4వ తేదీన సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ రావడంతో భారీగా అభిమానులు తరలివచ్చారని, థియేటర్ లోపలకు వెళ్లేందుకు, హీరోను చూసేందుకు ఫ్యాన్స్ ప్రయత్నించడంతో తోపులాట జరిగిందని ఏసీపీ సంతోష్ చెప్పారు. తోపులాటలో దురదృష్టవశాత్తు ఓ మహిళ మృతి చెందిందని, ఓ బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారనే విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్‌కు చెప్పామన్నారు. అల్లు అర్జున్‌కు విషయం చెప్పేందుకు ప్రయత్నించగా థియేటర్ యాజమాన్యం, మేనేజర్ అంగీకరించలేదని, తాము సమాచారం చేరవేస్తామని చెప్పి చేరవేయలేదన్నారు. తొక్కిసలాట తర్వాత థియేటర్ నుంచి బయటకు వెళ్లిపోవాలని అల్లు అర్జున్‌కు ఎంత చెపపినా వినిపించుకోలేదన్నారు. డీసీపీ ఆదేశాలతో తాను అల్లు అర్జున్ దగ్గరకు వెళ్లి విషయం చెప్పామన్నారు. సినిమా చూసిన తర్వాత వెళ్తానని చెప్పారని, ఆ తర్వాత 10 నుంచి 15 నిమిషాల సమయం ఇచ్చామన్నారు. చివరకు డీసీపీతో వెళ్లి అల్లు అర్జున్‌ను బయటకు తీసుకువచ్చామని ఏసీపీ రమేశ్ తెలిపారు.

# భక్తులకు అలర్ట్... టీటీడీ కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి



సీఎం ఆదేశాలతో తిరుమల విజన్‌తో ప్రత్యేక ప్రణాళికని రూపొందిస్తున్నామని అన్నారు. తిరుమలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చెందాలని చెప్పారు.. 2019లో తుడా మాస్టర్ ప్లాన్ కింది తిరుమల ఉంది అని గుర్తుచేశారు. తుడా ప్లాన్‌ని డెవలప్ చేసి తిరుమలని అభివృద్ధి చేస్తామన్నారు. నిపుణులైన కంపెనీలతో చర్చించి తిరుమల విజన్ ప్లాన్‌ని తయ్యారు చేస్తామని అన్నారు. కాలినడక మార్గాలు సరిగ్గా లేవు..వాటిని అభివృద్ధి చేయాలన్నారు. తిరుమలలో మల్టీ లెవల్ పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కొత్తరోడ్డులు,లింక్ రోడ్ల విస్తరణ చేయాలన్నారు. కొన్ని ప్రదేశాలను పునర్ నిర్మాణం చేయాలని చెప్పారు. బస్టాండు మార్పు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న 42 ఎకరాల్లో బెస్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. తిరుమలకు వాహనాలు అధికంగా వస్తున్నాయని...వీటిని నియంత్రించాలని అన్నారు. అర్బన్ డిజైన్ గైడ్ లైన్స్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని చెప్పారు. నాన్ హిందూ ఉద్యోగులపై టీటీడీ బోర్డు మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ఉద్యోగులను ఇతర శాఖలకు పంపడం..లేక వీఆర్ఎస్ ఇప్పిస్తామన్నారు. ప్రసాదాల తయ్యారికి నాణ్యమైన నెయ్యిని వినియోగిస్తామని చెప్పారు. త్వరలోనే టీటీడీ నూతన ల్యాబ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. టీటీడీ క్రింద 61 ఆలయాలు ఉన్నాయి..వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. అనుబంధ ఆలయాలను అభివృద్ధి చేయడానికి నిపుణులు సూచనలు కోరామని అన్నారు..తిరుచానూరులోని మాడ వీధుల్లో సమస్యలు ఉన్నాయని టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఆకాశగంగ,పాపవినాశనం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ఆల్ హిందూ ధార్మిక ప్రాజెక్ట్‌లో రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. కొన్ని లోపాలు గుర్తించాం..గత మూడు సంవత్సరాల జరిగిన కార్యక్రమాలపై ఆడిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. నిపుణుల కమిటీ వేసి ధార్మిక కార్యక్రమాల పై సూచనలు స్వీకరిస్తున్నామని అన్నారు. చాగంటి కోటేశ్వరరావు ద్వారా యువతలో భక్తి భావన పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థలో సరైన ప్లాన్ లేదు..వాటిపై కూడా భవిష్యత్తులో ప్లాన్ రెడీ చేస్తున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు

# చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు ధైర్యం చెప్పింది వారే

మొదటి పేజి తరువాయి



చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కాగా, ఇవాళ (ఆదివారం) చివరి రోజు పర్యటనలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో భువనేశ్వరి పర్యటించారు. ఇవాళ ఉదయం పీఈఎస్ వైద్య కళాశాల గెస్ట్ హౌస్ వద్దకు చేరుకున్న భువనేశ్వరి స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు శాంతిపురం మండలం చెల్దిగానిపల్లి గ్రామానికి వెళ్లి స్థానిక మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వారితో స్థానిక విషయాలు సహా మహిళల సమస్యలపై చర్చించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు వి.కోటకు చేరుకుని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డితో కలిసి సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌ను భువనేశ్వరి ప్రారంభించారు.

**నా బలం వారే..**

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన భువనేశ్వరి గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దారుణాలపై మండిపడ్డారు. వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబు అరెస్టు ఘటనను భువనేశ్వరి గుర్తు చేసుకున్నారు. అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబును అరెస్టు చేసి రాజమండ్రి జైల్లో పెట్టారని, ఆ సమయంలో తనకు ధైర్యం ఇచ్చి పోరాడింది ప్రజలు, కార్యకర్తలేనని ఆమె చెప్పారు. వైసీపీ పాలనలో ప్రజలు, మహిళలు తమ స్వాతంత్ర్యాన్ని కోల్పోయారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందేందుకు రాష్ట్ర ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి కూటమిని గెలిపించుకున్నారని భువనేశ్వరి చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుస్థిర పాలన సాగుతోందని, మహిళలపై చిన్న అఘాయిత్యం జరిగినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ బాధితులను ఆదుకుంటోందని చెప్పారు. అమరావతి పనులు సైతం పరుగులు పెడుతున్నాయని, రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని భువనేశ్వరి చెప్పుకొచ్చారు.

**ఆదాయం మొత్తం పాయే..**

పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. "ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అన్ని రకాలుగా ఆపేసింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల కోసం ఇచ్చిన అనుమతులను వైసీపీ ప్రభుత్వం ఆపేసింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ఆ పనులకు మోక్షం కలుగుతోంది. కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న వి.కోట అభివృద్ధి పనులకు గత ప్రభుత్వం అనేక రకాల ఆటంకాలు సృష్టించింది. బైపాస్ రోడ్డు నిర్మాణం విషయంలో జగన్ సర్కార్ అనుసరించిన విధానాలతో ప్రజలు, రైతులకు తీరని నష్టం వాటిల్లింది. వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఆదాయం మొత్తం కర్ణాటకకు వెళ్లిపోయిందని" ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అమిత్ షాపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది: యామిని శర్మ..

మొదటి పేజి తరువాయి



దారుణాలను పార్లమెంట్ లో చూశామని బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వీడియో పేరుతో బీజేపీని బూచిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని యామిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా మాటలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. ఈ ఘటనను తాను ఖండిస్తున్నట్లు బీజేపీ అధికార ప్రతినిధి యామిని శర్మ చెప్పారు. భారతదేశాన్ని ఎప్పుడూ తామే పాలించాలని కాంగ్రెస్ చూస్తోందని, అసలు ఆ పార్టీ వ్యవస్థాపకులు విదేశీయులు కాదా? అంటూ యామిని ప్రశ్నించారు. భారతదేశం ఆక్రమణకు గురైంది కాంగ్రెస్ పాలన వల్ల కాదా? అంటూ ధ్వజమెత్తారు. సనతాన ధర్మం అంటే రాహుల్ గాంధీకి అర్థం తెలుసా?, రాజ్యాంగ వ్యతిరేకులుగా గాంధీ కుటుంబం తయారైందని యామిని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ అంబేద్కర్, పేదల పథకాలకు గాంధీ కుటుంబం వ్యతిరేకమంటూ ఆమె మండిపడ్డారు. అధికారం హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూస్తున్నారని, గాంధీ కుటుంబం ఎప్పుడూ రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్‌ను అవమానిస్తూనే ఉందని ఆమె ఆరోపించారు. అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించింది కాంగ్రెస్ నేతలు కాదా? యామిని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో ఆయన విగ్రహం ఏర్పాటుకూ కాంగ్రెస్ సహకరించలేదని ఆమె మండిపడ్డారు. దేశ విద్రోహ శక్తులుగా రాహుల్, ప్రియాంక గాంధీ తయారయ్యారని ధ్వజమెత్తారు యామిని. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌ను రాజీనామా చేయించింది అప్పటి కాంగ్రెస్ పెద్దలే కాదా అంటూ బీజేపీ అధికార ప్రతినిధి మండిపడ్డారు. అంబేద్కర్ ఆశయాలను పాటించేది బీజేపీ మాత్రమేనని, అసలు రిజర్వేషన్ల అర్థం ఏంటో రాహుల్ గాంధీకి తెలుసా? అంటూ నిప్పులు చెరిగారు. సిక్కులను ఊచకోత కోసింది, దేశంలో ఎమర్జెన్సీ విధించింది ఇందిరా గాంధీ అనే విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుపెట్టుకోవాలని ఆమె చెప్పుకొచ్చారు. ఓబీసీ రిజర్వేషన్లను రాహుల్ గాంధీ వ్యతిరేకించిన మాట వాస్తవం కాదా? అంటూ యామిని ఆరోపించారు. మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లు పార్లమెంట్‌కు బీజేపీ తెచ్చిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు తెలుసుకోవాలని ఆమె మండిపడ్డారు. బీజేపీ నాయకులపై కాంగ్రెస్ నేతలు అవాస్తవాలు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు

# ప్రపంచ రికార్డ్ నెలకొల్పిన మంత్రి నారా లోకేశ్ కుమారుడు దేవాన్ష్..

మొదటి పేజి తరువాయి

**కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు.**

**మరో రెండు రికార్డులు..**




తల్లిదండ్రులు నారా లోకేశ్, బ్రాహ్మణి ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శనంతో దేవాన్ష్ ప్రపంచస్థాయి ఈ రికార్డును సాధించగలిగారు. మరోవైపు ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను సైతం సాధించారు. 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1.43 నిమిషాల్లోనే పూర్తి చేసి రికార్డ్ నెలకొల్పారు. అలాగే 9 చెస్ బోర్డులను కేవలం 5 నిమిషాల్లో అమర్చారు, మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచి రికార్డ్ క్రియేట్ చేశారు. దేవాన్ష్ ప్రపంచ రికార్డ్ ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం దేవాన్ష్ రికార్డులు నెలకొల్పినట్లు ప్రకటించారు. కృషి, పట్టుదలతో కలలు సాకారం చేసుకోవచ్చని దేవాన్ష్ నిరూపించారు. ఇది భారతీయ చిన్నారుల అపారమైన ప్రతిభ, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో పిల్లలు ఉన్నత స్థానానికి చేరుతారనడానికి దేవాన్షే నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు. దేవాన్ష్ ప్రపంచ రికార్డ్ నేపథ్యంలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**మంత్రి లోకేశ్ హర్షం..**

కుమారుడు దేవాన్ష్ రికార్డ్ నెలకొల్పడంపై మంత్రి లోకేశ్ స్పందించారు. పిన్నవయసులో దేవాన్ష్ సాధించిన ఈ విజయం చూసి గర్వంగా ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం నేను ప్రత్యక్షంగా చూశా. క్రీడను ఉత్సాహంగా స్వీకరించి ఆడాడు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడు. దేవాన్ష్‌కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి ధన్యవాదాలు చెబుతున్నా. ఈ ఈవెంట్ కోసం దేవాన్ష్ కొన్ని వారాలుగా రోజుకు 5 నుంచి 6 గంటలపాటు శిక్షణ పొందాడు. ఎంతో కఠోర శిక్షణ తర్వాత ఈ రికార్డ్ నెలకొల్పాడు. ఓ తండ్రిగా చాలా సంతోషంగా ఉంది. అతను మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని" తెలిపారు.

**కోచ్ ఏం చెప్పారంటే..**

దేవాన్ష్ కోచ్ కె.రాజశేఖర్ రెడ్డి సైతం విజయంపై స్పందించారు. దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే డైనమిక్ విద్యార్థని ఆయన చెప్పారు. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన అతని మానసిక చురుకుదనం అపారమని కొనియాడారు. దేవాన్ష్ చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు ఎన్నో సాధిస్తారని చెప్పుకొచ్చారు.

# పల్నాడు జిల్లాలో జరిగిన ప్రమాదంపై మంత్రి గొట్టిపాటి ఆరా..

దాచేపల్లి వద్ద ఘోర ప్రమాదం జరిగింది. పులిపాడు నుంచి దాచెపల్లి వైవు వెళుతున్న గొర్రెల మందను హైదరాబాద్ నుంచి గుంటూరు వెళుతున్న ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో 150 గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందాయి. గొర్రెల మందకు కాపలా ఉన్న వ్యక్తిని కూడా ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గొర్రెల కాపరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న దాచేపల్లి పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జరిగిన ప్రమాదంపై దాచేపల్లి పోలీసులు కేసు నమోదు చేపుకుని దర్యాప్తు చేపట్టారు. పల్నాడు జిల్లా, దాచేపల్లి సమీపంలో ఆదివారం తెల్లవారు జామున ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరు వస్తున్న శ్రీ మారుతీ ట్రావెల్స్ బస్సు గొర్రెల మందవైపు దూసుకు వెళ్లింది. 4 వందల గొర్రెలతో వెళుతున్న మందపైకి బస్సు దూసుకుపోయింది. విషయం తెలుసుకున్న స్థానికులు, గొర్రెల కాపరి కుటుంబ సభ్యులు సంఘటన ప్రదేశానికి చేరుకుని తమకు న్యాయం చేయాలని దాచ్పేపల్లి సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ప్రస్తుతం అద్దంకి, నార్కెట్ పల్లి హైవేపై ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పల్నాడు జిల్లా ఎస్పి శ్రీనివాస్ సంఘటన ప్రదేశానికి చేరుకుని.. బాధితులతో మాట్లాడినప్పటికీ కూడా వారు ఆందోళన విరమించలేదు. కాగా ప్రమాదం చేసిన ట్రావెల్స్ డ్రైవర్ బస్సును సంఘటన ప్రదేశంలో వదిలేసి పారిపోయాడు. దీంతో పోలీసులు ట్రావెల్స్ యాజమాన్యంతో సంప్రదింపులు జరుపుతున్నారు. తమకు న్యాయం చేసే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని గొర్రెల కాపరులు, బాధితుడి కుటుంబసభ్యులు ఆందోళన కొనగిస్తున్నారు. ఈ క్రమంలో అద్దంకి, నార్కెట్ పల్లి వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# వైసీపీ అధినేత జగన్ వద్ద దొంగల ముఠా ఉంది: బుద్దా వెంకన్న

అమరావతి: వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని పై టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదల బియ్యాన్ని నాని పందికొక్కులా తిన్నారని, ఆయన్ని వెంటనే ఊరి తీయాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నాని చెప్పేవన్నీ శ్రీరంగ నీతులు, చేసే పనులు మాత్రం మరోలా ఉంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చిన్న విషయానికీ మీడియా ముందుకొచ్చి కూటమి నేతలపై ఆయన నోరు పారేసుకుంటున్నారని బుద్దా ధ్వజమెత్తారు. కులాల పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసే ఆయన 187 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని అమ్మేసుకున్నారని బుద్దా ఆరోపించారు. పేర్ని నాని వంటి బియ్యం దొంగలను ప్రజలు క్షమించకూడదని మండిపడ్డారు.

లక్షల మెట్రిక్ టన్నులు స్వాహా..

ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ.. "ప్రభుత్వాలు ఎంతో ఖర్చు చేసి పేదల పొట్ట నింపేందుకు రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నాయి. మాజీ మంత్రి పేర్ని నాని 187 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని తినేశాడు. ఏ తప్పూ చేయకుండానే నాని రూ.1.70 కోట్లు కట్టారా?. దొరికిపోయిన దొంగ కాబట్టే డబ్బులు కట్టారు. కుటుంబంతో సహా పారిపోయే పరిస్థితికి పేర్ని నాని వచ్చారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ 6.5 లక్షల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం దారి మళ్లిందని పార్లమెంట్‌లో చెప్పారు.




## ఏపీలో 'ఉచిత బస్సు ప్రయాణం' పై మంత్రుల కమిటీ ఏర్పాటు

జనసముద్రంన్యూస్, అమరావతి, డిసెంబర్ 22.ఏపీలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పై రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సిఫార్సులు చేయాలని కమిటీకి సూచించింది. కమిటీకి రవాణాశాఖ మంత్రి ఎం.రామ్ ప్రసాద్ రెడ్డి సారథ్యం వహించనున్నారు. మంత్రులు అనిత, సంధ్యారాణి సభ్యులుగా ఉండనున్నారు. రవాణా శాఖ ముఖ్యకార్యదర్శి కమిటీ కన్వీనర్ గా వ్యవహరిస్తారు.



## శ్రీశైలం దేవస్థానం హాస్పిటల్ నర్స్ బస్ ఢీకొని మృతి



జన సముద్రం న్యూస్(22-12-2024) ( నంద్యాల జిల్లా) శ్రీశైలం దోర్నాల సమీపంలో కర్నూల్ నుంచి శ్రీశైలం దేవస్థానం నర్స్ మల్లిక శ్రీశైలానికి చెందిన ఆమె భర్త కూతురు షాపింగ్ ముగించుకొని వస్తుండగా మంచు విపరీతంగా ఉండటంతో కారు టూరిస్ట్ బస్సునీ ఢీకొనడంతో నర్స్ మల్లిక అక్కడికక్కడే మరణించారు ఆమె భర్తకి కుమార్తెకి ఏమీ కాలేదని సమాచారం అందించారు



## నారా బ్రాహ్మణి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 10వ వార్డు యూత్ ప్రెసిడెంట్



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 22.నందమూరి బిడ్డ, నారావారి కోడలు, తాతకు తగ్గ మనమరాలు, తండ్రికి తగ్గ కూతురు అయిన నారా బ్రాహ్మణి కి మాచర్ల పట్టణంలోని 10వ వార్డు టీం, యూత్ ప్రెసిడెంట్ నాగేంద్ర జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ నారా బ్రాహ్మణి మేడం ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.






## ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు

జన సముద్రం న్యూస్ గుంటూరు డిసెంబర్ 22 ఉమ్మడి కృష్ణ- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన మాజీ మంత్రి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి విజయం తథ్యమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు అన్నారు. గుంటూరు ఏటుకూరు రోడ్డు లోని వివాహ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన కృష్ణ- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విపు జీవి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చిలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారు, నక్క ఆనంద్ బాబు గారు, ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# గొర్రెల బాధితులకు అండగా నిలిచిన జంగా కృష్ణమూర్తి





జనసముద్రంన్యూస్, డిసెంబర్ 22.పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ అలంకార్ థియేటర్ సమీపంలో అద్దంకి టు నార్కెట్ పల్లి హైవే పై ఆదివారం తెల్లవారు జామున గురజాల మండలం పులిపాడు నుంచి దాచేపల్లి వైపు వెళ్తున్న 150 గొర్రెలను హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న ప్రవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. ఈఘటనలో 150 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, ఇద్దరు గొర్రెల కాపారులకి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మరియు టీటీడీ పాలక మండలి సభ్యులైన జంగా కృష్ణమూర్తి హుటాహుటిన గుంటూరు నుండి సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శించి అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తక్షణమే నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ప్రభుత్వం నుండి కూడా తగినంత సహాయం అందేలా చేస్తానని అని తెలిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన గొర్రెల కాపరులకు మెరుగైన వైద్యం అందించాలని నర్సరావుపేట మరియు గురజాల ప్రభుత్వ వైద్యాశాల అధికారులను ఆదేశించారు. సంఘటనా స్థలాన్ని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా పశు సంవృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ కాంతారావు మరియు గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ పరిశీలించారు.

## చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపం ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, డిసెంబర్ 22.పల్నాడు జిల్లా కారంపూడి లో చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కారంపూడి మండలం పేటసన్నిగండ్ల గ్రామంలో చప్పిడి సురేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపం ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ముందుగా ఏర్పాటు చేసిన చప్పిడి వెంకయ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కళ్యాణ మండపంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పేటసన్నిగండ్ల గ్రామ ప్రజలకు కళ్యాణ్ మండపం ఇక్కడ ఏర్పాటు చేయటం అనేది గొప్పవరం అని ఆయన అన్నారు. గ్రామ ప్రజల శుభకార్యాలు చేసుకునేందుకు.. ఇబ్బంది పడకుండా ఉండేందుకే చప్పిడి సురేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చప్పిడి వెంకయ్య కళ్యాణమండపం నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ ప్రజలు అందరూ పార్టీలకు అతీతంగా కళ్యాణ మండపన్నీ వినియోగించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో చప్పిడి బ్రదర్స్, చప్పిడి రాము, పంగులూరి అంజయ్య , పంగులూరి పుల్లయ్య , ఉన్నం లక్ష్మీనారాయణ, బొల్లినేని శ్రీనివాస రావు, భూసా రామాంజనేయులు, తోడేటి రాజేశ్వరి, వెంకయ్య, గాడిపత్రి పూర్ణయ్య, చావా వీరాంజ నేయులు, నాగలు నాయక్, నాగవరపు రాముడు, అజయ్, దొడ్డ వెంకటనారాయణ, నర్సింగ్ నాగేశ్వరరావు, నంబూరి సైదారావు, తదితరులు పాల్గొన్నారు.



## గణిత శాస్త్రవేత్త జన్మదిన వేడుక జీ.టీ. డబ్ల్యు.ఏ స్కూల్ బాయ్స్ టు లో ఘనంగా

జన సముద్రం న్యూస్ తేదీ 22అల్లూరి జిల్లా ఇంఛార్జి కొయ్యూరు మండలం జి. టి. డబ్ల్యూ .ఏ. స్కూల్లో ఈరోజు శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రవేత్త జన్మదిన వేడుక జరిగించారు. ఎందరో శాస్త్రవేత్తలు ఉన్నారు ఎన్నో శాస్త్రాలు కనుగొన్నారు. అయినను గణిత శాస్త్రానికున్న ప్రాముఖ్యత వే రు. ఇలాంటి శాస్త్రాన్ని కనుగొని ప్రజలకు అందించిన శ్రీనివాస రామానుజన్ శాస్త్రవేత్త జన్మదిన వేడుకలో చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డి వేణు, కొందరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాధవరంలో జరిగిన కాల్పుల ఘటనపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి అరా



రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 22:-

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం, మాధవరంలో ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఇద్దరి వ్యక్తులపై కాల్పులు జరిగిన ఘటనపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ఎస్పీ తో ఫోన్ లో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. కాల్పుల ఘటనపై ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాల్పుల్లో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు వేగవంతం చేసి కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.



## చిరుమామిళ్ళ గోపాలరావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మధుబాబు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 22.

పల్నాడు జిల్లా కారంపూడి మండలం లోని పేటసన్నిగండ్ల గ్రామంలో చిరుమామిళ్ల గోపాలరావు పెద్దకర్మ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరుమామిళ్ళ మధుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుబాబు చిరుమామిళ్ళ గోపాలరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే గోపాలరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## మద్యం ఏరులై పారుతుంది - పోలీస్ వ్యవస్థ నిద్రపోతుంది

రాజుపాలెం డిసెంబర్ 22 ( జన సముద్రం ): పల్నాడు. రాజుపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది చోట పాపాయి పాలెం, రెడ్డిగూడెం, రాజుపాలెం, బ్లాక్ మార్కెట్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి బ్లాక్ మార్కెట్ వ్యాపారం మండల స్థాయిలో జోరుగా సాగుతుంది కానీ ఎక్సేంజ్ పోలీసు శాఖ మాత్రం దళారులు ఇచ్చే మా ఉల్లుకు అలవాటు పడి ఆ మావుళ్ళ మత్తులో మునిగిపోయి చోద్యం చూస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సేంజ్ శాఖ అధికారులు నిఘా పెట్టి బ్లాక్ మార్కెట్ దందా అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు దుప్పట్లు పంపిణీ

### -పేదలకు దుప్పట్లు అందజేస్తున్న మాగి ముఖేష్



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, శనివారం డిసెంబర్ 22:- మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు 20 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ...రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యులు చలి తీవ్రత తో ఇబ్బందులు పడుతుండడంతో వారికి దుప్పట్లు అందించడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఒక వైపు చలి మరోవైపు డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నందున ఖమ్మం పట్టణంలో పరిసర ప్రాంతంలో రోడ్డు పక్కన నివసిస్తున్న పేదలకు ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.






## పామిడి లో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం, నూతన కమిటీ సభ్యుల ఎన్నిక

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 22( పామిడి )పామిడి మండలం అంబేద్కర్ భవనం నందు నిర్వహించిన ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం నూతన కమిటీ ఏర్పాటయింది. ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం ఫౌండర్ మరియు జాతీయ చైర్మన్ శ్రీ కాసల కోనయ్య ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పామిడి మండల చైర్మన్ గా కే.సుబ్రహ్మణ్యం ఆచారి, మహిళా మండల చైర్పర్సన్ కే.సరస్వతి, మండల సెక్రెటరీ కుశల రాజు, మండల వర్కింగ్ చైర్మన్ కే. కొత్తపల్లి నరేష్, మండల వైస్ చైర్మన్ యు.కృష్ణ చారి, మండల జాయింట్ సెక్రెటరీ ఈ నరేష్ లకు జాతీయ చైర్మన్ కాసల కోనయ్య చేతుల మీదుగా సంఘం సంబంధిత ధ్రువపత్రంను, ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.సుధీర్ చౌదరి, అనంతపురం జిల్లా చైర్మన్ కోనంకి ప్రకాష్ నాయుడు,జిల్లా వైస్ చైర్మన్ పి. మహేష్,సిటీ చైర్మన్ నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్ల బిజెపికి ఏమాత్రం గౌరవం లేదు

**అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుంది**

**బిజెపి పార్టీకి రాజ్యాంగం మీద గాని ప్రజాస్వామ్యం మీద గాని గౌరవం నమ్మకం లేదు**

**–భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:–పార్లమెంట్ లో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అమర్యాదగా,అగౌరవంగ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర రోడ్లు %ర% భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలతో కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదగిరిగుట్టలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..పార్లమెంట్ లో అంబేద్కర్ ని కించపరుస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఇక్కడి భువనగిరి నియోజకవర్గం ప్రజలకు కూడా తెలియాలని ఈరోజు ఈ ప్రెస్ మీట్ నిర్వహిస్తున్నాము.రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి,పదవికి రాజీనామా చేయాలి.అంబేద్కర్ పేరు పలికే బదులు ఏదైనా ఒక దేవుని పేరు పలకండి పుణ్యం వస్తుంది,అని ఒక బాధ్యతగల హోంశాఖ మంత్రి చెప్పడం,తూ తూ మంత్రంగా శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరిపారు.కేవలం జమిలి ఎన్నికల బిల్లు కోసమే ఈ సమావేశాలు జరిపారు.శీతాకాల సమావేశాలు మొత్తం ప్రతిపక్షాలను తప్పుబట్టే విధంగానే జరిపారు



కానీ,పార్లమెంట్ సమావేశంలో కనీసం ఆదాని అంశం మణిపూర్ అంశం పై కనీసం రెండు నిమిషాల పాటు అయినా చర్చ జరపాలని మేము కోరాము.వారు చర్చ చేయకుండా సభను వాయిదా వేసుకుంటూ వచ్చారు.రాజ్యాంగం పట్ల బిజెపికి ఏమాత్రం గౌరవం లేదు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తుంది.పార్లమెంట్లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనం.రాజ్యసభలో అమిత్ షా మాట్లాడిన మాటలను నేను మాట్లాడలేదు,ఎవరో ఎడిట్ చేశారని చెప్పుకోవడం ఆస్యాస్పదం.చేసిన తప్పును కప్పిపుచ్చుకొని దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు బిజెపి నేతలు.మేము ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నాలు చేశాము,నిరసనలు తెలిపాము.అమిత్ షా నోరు జారినందుకే బిజెపి నేతలు వాళ్లకు వాళ్లే ధర్నాలు చేసి తప్పుదోవ పట్టించారు.బిజెపి పార్టీకి రాజ్యాంగ మీద గాని ప్రజాస్వామ్యం మీదగాని గౌరవంగాని నమ్మకం గాని లేదని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా భారీ నిరసన ర్యాలీ

## మతి లేకుండా మాట్లాడుతున్న అమిత్ షా

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 22,ఈరోజు మధిర పట్టణంలో అఖిలపక్ష పార్టీలు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆధ్వర్యంలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా మంగళవారం రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు అమిత్ షా వ్యాఖ్యలు అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించడమేనని అమిత్ షా తన పదవికి రాజీనామా చేసి, క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు, తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పాలతో అభిషేకం చేశారు...ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్ సిపిఎం సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగామాట్లాడుతూ... కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ నిండుసభలో చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగ పట్ల ఆయన గౌరవాన్ని ప్రశ్నార్థకం చేస్తాయి అని మండిపడ్డారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లేకుంటే ఈ దేశానికి రాజ్యాంగం ఉండేది కాదు. అలాంటప్పుడు అమిత్ షా వంటి వారు తమ పదవుల్లో ఉండేవారు కాదు. అదే రాజ్యాంగాన్ని అవమానించడం సమాజానికి తీవ్ర ప్రమాదకరం అని వ్యాఖ్యానించారు. మేధావుల నాయకత్వం దేశానికి గౌరవం తెస్తుంది. కానీ, బాధ్యతలేని నేతల మాటలు ప్రజాస్వామ్య వ్యవస్థలకు అవమానం తీసుకొస్తాయి అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ త్యాగాలను గుర్తు చేస్తూ, ఆయన తన జీవితాన్ని సమానత్వం కోసం అంకితం చేశారు. ఆత్మగౌరవం కోసం దేశానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేము అని అన్నారు . బిజెపి మతతత్వ పార్టీ ఒకే మతం ఒకే పార్టీ అనే రీతిలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను అణగదొక్కే ప్రయత్నంలో భాగంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ ను రూపుమాపాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.అంబేద్కర్ ను అవమానిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు ,మందా సైదులు, పడకంటి మురళి, తేలపోలు రాధాకృష్ణ, మాజీ పట్టణ కార్యదర్శి మండవ పనింద్రకుమారి, సిపిఐ పట్టణ నాయకులు బెజవాడ రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి రవికుమార్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ సిపిఐ నాయకులు ఉట్ల కొండలరావు, పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, అన్నవరపు సత్యనారాయణ, చావా వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, కోరంపల్లి చంటి, దుంప వెంకటేశ్వర రెడ్డి, బాణావత్ వెంకటరమణ నాయక్, చిలువేరు బుచ్చి రామయ్య, తలుపుల వెంకటేశ్వర్లు, బిట్రా ఉద్దండయ్య, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, బండారు నరసింహారావు, మైలవరపు చక్రి, అల్లాడి గోపాలరావు, పతేపరపు







సంగయ్య,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్, సూర్యదేవర కోటేశ్వరరావు, ఎండి రహీం, గౌసుద్దీన్ మరియు వివిధ హోదాలలోని సిపిఎం సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## చిరుమామిళ్ళ గోపాలరావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మధుబాబు

కాకతీయన్యూస్, డిసెంబర్ 22.

పల్నాడు జిల్లా కారంపూడి మండలం లోని పేటసన్నిగండ్ల గ్రామంలో చిరుమామిళ్ల గోపాలరావు పెద్దకర్మ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరుమామిళ్ళ మధుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుబాబు చిరుమామిళ్ళ గోపాలరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే గోపాలరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 22.అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పల్నాడు జిల్లా కారంపూడి మండలం పేటసన్నెగండ్ల లోని చప్పిడి వెంకయ్య కళ్యాణ మండపంలో 21 మంది లబ్ధిదారులకు 37 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందినవారు తమ ఆరోగ్యాన్ని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.



## క్రిస్మస్ సందర్భంగా పాస్టర్స్ కి దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి


జనసముద్రంన్యూస్, డిసెంబర్ 22.పల్నాడు జిల్లా మాచర్ల నియోజవర్గం కారంపూడి మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా పాస్టర్లకి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాచర్ల నియోజవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తోపాటు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొనడం జరిగింది.



## ఐ ఐ టీ ర్యాంక్ సాదించిన రేగళ్ళ బ్రహ్మారెడ్డి తనయుడు రేగళ్ళ కౌశిక్ ను అభినందించిన డా. కోట రాంబాబు మరియు కాంగ్రెస్ జిల్లా నాయకులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 22,

పీ ఆర్ టి యూ జిల్లా సభ్యుడు, ఉపాద్యాయుడు రేగళ్ల బ్రహ్మా రెడ్డి కుమారుడు రేగళ్ల కౌశిక్ ఐఐటీ నందు ర్యాంక్ సాధించిన సందర్భంగా పెనుగంచిప్రోలు నందు ఫంక్షన్ హాల్ లోజరుగుతున్న ఆత్మీయ విందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కటికల సీతరామి రెడ్డి, యర్రగుంట రమేష్ మరియు తదితర ఉపాద్యాయులు పాల్గొన్నారు....



## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.22,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కొండమడుగు మెట్టు వద్ద గల ఏకే లాన్స్ లో మండల కేంద్రానికి చెందిన గొలనుకొండ యాదగిరి – మంజుల దంపతుల కుమార్తె అక్షర – శ్రావణ్ కుమార్ ల వివాహ వేడుకకి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మాజీ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో పింగల్ అన్న సేవాదల్ అధ్యక్షులు ఎండీ.మోయిన్,నాయకులు రొడ్డ శ్రీనివాస్,కాసుల అజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు మెట్టు ఏకే గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బీబీనగర్ పట్టణానికి చెందిన గొలనుకొండ యాదగిరి– మంజుల దంపతుల కుమార్తె అక్షర – శ్రావణ్ కుమార్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క బొక్క జైపాల్ రెడ్డి.ఈ వివాహ వేడుకల్లో మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్ పాల్గొన్నారు.





## లక్కి బేకరీని ప్రారంభించిన గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రములోని రంగపురం ఎయిమ్స్ హాస్పిటల్ దగ్గరలో రవిందర్ రెడ్డి,సురేందర్ రెడ్డి మరియు మాధవ్ రెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కి బేకర్స్ ని ఆదివారం రోజున ఘనంగా ప్రారంభించిన బీబీనగర్ మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవ రెడ్డి,మండల పరిషత్ మాజీ కోఅప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్,నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,ఆల్వా మోహన్ రెడ్డి, ఆల్వా బలవంత రెడ్డి,కాసుల మహేష్ గౌడ్,పంజాల గణేష్ గౌడ్,గందు రమేశ్ యాదవ్,కొరి మీల్ల కృష్ణారెడ్డి,ఆముదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కారంపూడి లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టిడిపి నేతలు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 22.

గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గ్రామ సర్పంచ్ సరస్వతి బాయ్ – బాలు నాయక్ అన్నారు. పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ముదిరాజుల బజార్లో 10 లక్షల రూ.లతో మంజూరైన సీ.సీ రోడ్డులో భాగమైన పనులను ఆదివారం టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించి ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. రూ. 10లక్షల రూపాయల వ్యయం తో ముదిరాజుల బజార్ రోడ్డు ను మంజూరు చేయించిన ఎమ్మెల్యే, ఎంపీపీకి గ్రామ సర్పంచ్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, ఎస్ పీ ఆర్ కృష్ణ, కాసుల శంకర్, కర్నాటి మహేష్, నారాయణ పలువురు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సైదాపూర్ మండల స్థాయి మాదిగల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 22 సైదాపూర్) కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల స్థాయిలోని డిపవ్ స్కూల్లోలో జరగబోయే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం పెద్దలు పిలుపునిచ్చారు. మండల స్థాయిలో ఉన్న మాదిగ యువకులు నిరుద్యోగులు మేధావులు పార్టీలకతీతంగా పనిచేస్తున్న రాజకీయ నాయకులు మరియు మహిళలు భారీ ఎత్తున తరలి రావాలని ఈ సమావేశం.పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జాతి మొత్తాన్ని ఒకే వేదిక మీదకు తీసుకురావాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశానికి అన్ని పార్టీలలోని నాయకులు అన్ని సంఘాలలోని నాయకులు మాదిగ జాతి బిడ్డలందరూ ఒకే వేదిక మీదకు వచ్చి జాతి యొక్క ఐక్యతను చాటుకొని భవిష్యత్తులో అభివృద్ధిని చేసుకునే దిశగా కలిసి ముందుకు సాగాలని ఆయన అన్నారు .రాష్ట్రంలో అతిపెద్ద కులంగా ఉన్నప్పటికీ ఐక్యత లేని కారణంగా నేడు అనేక రంగాల్లో అవమానాలు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సంఘాన్ని అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకపోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు ఆ



## కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం బట్టుగూడెం బొమ్మక్ ఫంక్షన్ హాల్ లో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ నాయకులు సురకంటి సుధాకర్ రెడ్డి కుమార్తె ఎంగేజ్మెంట్ కు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి.ఈ వేడుకల్లో మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బానోత్ నరేందర్ నాయక్,చింతల సుదర్శన్ రెడ్డి,జక్కి నగేష్,కడెం జంగయ్య,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దశరథంను పరామర్శించిన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,డిసెంబర్,23(జనసముద్రం న్యూస్) గత కొద్ది రోజుల కిందట వెల్దండ మండల కేంద్రానికి చెందిన దశరథం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, గాయపడ్డ దశరథం ను పరామర్శించారు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని తన వ్యక్తిగత సహాయం 5000 రూపాయలను అందజేశారు,ఈ కార్యక్రమంలో ఎండి రషీద్,మాదుగుల శంకరయ్య, తిరుపతి రెడ్డి, పురుషోత్తం,రామస్వామి,పుట్టా యాదయ్య,జంగిలి కొండలు, జంగిలి ఆనంద్, రేవెల్లి రాజు,మట్ట నాగార్జున,గోరేటి భరత్,ఎండి ఖాదర్,తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని జంతువుల దాడిలో ఆవు దూడ మృతి



వెల్దండ,డిసెంబర్,23(జనసముద్రం న్యూస్)వెల్దండ మండలంలో చేర్యూర్ గ్రామానికి చెందిన దాసరి రమేష్ అనే రైతు ఆదివారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద దూడను కట్టేసి ఇంటికి వచ్చాడు. తిరిగి సోమవారం ఉదయం వెళ్లి చూడగా మృత్యువాత పడి ఉంది. దూడ పై గుర్తుతెలియని అడవి జంతువు దాడి చేసి చంపినట్లు గుర్తించి.. అటవీశాఖ అధికారి లలితకు సమాచారం అందించారు. సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన దూడను, పాద ముద్రలను పరిశీలించారు.ఆ ఆవు దూడ విలువ సుమారుగా 25 వేల వరకు ఉంటుందనీ రైతు దాసరి రమేష్ బోరున విలపించారు. వెల్దండ మండలంలోని గ్రామాల రైతులు తమ పొలాల వద్ద ఇనుప కంచెలను ఏర్పాటు చేసుకుని అందులో పశువులను, లేగ దూడలను కట్టేసుకోని రక్షించుకోవాలని మండల అటవీశాఖ అధికారి లలిత ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో నీలం శ్రీను అల్లే లక్ష్మయ్య,తాండ్ర కొండల్, గోరటి జగన్, గుదే బిరేయ్య,తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి దినోత్సవవేడుకల ఏర్పాట్లు పూర్తి

జనసముద్రం న్యూస్ జైపూర్: సింగరేణి దినోత్సవ వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు తెలియజేశారు ఈనెల 23వ తేదీన సింగరేణి దినోత్సవ వాన్ని పురస్కరించుకొని జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ నందు ఈడి (హెడ్ ఆఫ్ ది ప్లాంట్) ఎన్ వి రాజశేఖర్ రావు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు జాతీయ జెండా ఆవిష్కరించనున్నట్లు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు వివిధ రకాల స్టాల్స్ ప్రారంభం సాయంత్రం ఏడు గంటలకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం 7:30 కి సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే హరిత గృహాలంకరణ క్విజ్ కాంపిటీషన్ దీపాలంకరణ వెల్ బేబీ షో సంస్కృతి కార్యక్రమాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్టు జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు తెలియజేశారు

# ఆ ఇంటికి వెళ్లితే “అన్నం పెట్టి - బట్టలు ఇస్తారు

### చేసిన పుణ్యం, వూరికే పోదు మిత్రమా - లంకా









జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 22 అలనాడు గాంధీ మహాత్ముడు హరిజనద్దోరణ కార్యక్రమంలో భాగంగా మానవ సేవ నిమిత్తం సర్వోదయం పేరుతో ఆశ్రమాలు నిత్యఅన్నదాన గృహాలు ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి బియ్యం ధాన్యం సేకరించి పేద పిల్లల కు చేయూత నిచ్చారు. అదే విధంగా పూట కూళ్లు (ఒక పూట భోజనం పెట్టటం )సత్రా లు ఏర్పాటు చేసి ధనవంతుల చేత భోజనం తయారు చేయించి పెట్టించి పుణ్యం కట్టుకున్నారు. అని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుద పోరాటయోధుడు సిరిపురం స్వర్గీయ వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి (పాపిరెడ్డి ) స్ఫూర్తి తో గాందే యా మార్గం లో నడవాలి అని.... ఆ రోజుల్లో మాకు ముక్తా పదంగా చెపుతూ. మమ్మల్ని సంఘసేవలో బాగ స్వాములు చేసినారు. అదే స్ఫూర్తితో ప్రముఖ సంఘ సేవకుడు (మధిర ఆశ మిత్ర )ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య ఇలాంటి ధర్మకార్యక్రమం ప్రతి ఒక్కరు చేయాలి అని సమాజహితం కోసం పునాధులు వేస్తున్నారు అందుకే మధిర ప్రభుత్వ హాస్పిటల్ వెనుక వున్న తన గృహము వద్ద హాస్పిటల్ కు వచ్చి తన జబ్బుకు తగ్గ మందులు తీసుకోని , మధ్యాహ్నం, సాయంత్రం కొండ య్య గృహానికి వచ్చి భోజనం గాని బట్టలు గాని ఇవ్వండి అని అడుగుతారు కొందరు పేషెంట్ లు. అదే విధంగా బహు దూరపు బాట సారులు గా యాచక వృత్తి చేపడుతూ కొండయ్య గృహ ప్రాంగణం వద్ద కు రాగానే వారిని మర్యాదగా చెరదీసి తను వండుకున్న అన్నముతో వారికి కడుపు నింపి వారికీ సరిపడా దుస్తులు ఇవ్వటం మానవ ధర్మం గా పెట్టుకున్నారు కొండయ్య. ఇలాంటి సేవా చేయటానికి పెద్దలు మధిర ప్రాంత దయార్ధ హృదయులు దాన కర్ణులు మానవ సేవే మాధవ సేవగా భావించే ఉదార స్వభావం గల వారు అందించే సహాయ సహకారాలతో ఇలాంటి సేవా కార్యక్రమం చేస్తున్నట్లు కొండ య్య వివరించారు.పైన ఉన్న వ్యక్తులు ఒకరు మహబూబ్ నాగర్ నుండి వలస వచ్చిన వ్యక్తి పక్ష వాతం తో బాధ పడుతూ యాచన చేస్తూ మా ఇంటికి రాగ అతనికి , ఎన్టీఆర్ జిల్లా నుండి హాస్పిటల్ కూ వచ్చిన దీర్ఘ కాలి క అనారోగ్య బాధితురాలికి భోజనం బట్టలు సమృద్ధి గా ఇచ్చి పంపినారు. ఇలాంటి వారు ఎందరో వచ్చి వెళుతుంటారు కనుక ఎవరైనా ఇలాంటి వారికి సహాయం చేయాలి అనిపిస్తే నాకు కాల్ చేయవలిసినదిగా కొండయ్య వివరించినారు. నా సేవా సహాయం కార్యక్రమంనకు సహకరిస్తున్న ప్రతిఒక దయార్ద హృదయ లుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు కొండ య్య వివరించినారు.

# హోమ్ మినిస్టర్ అమిత్ షా తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అనుచిత వాక్యాలు చేసిన అమిత్ షా

### బ్లాక్ కండువాళ్ళతో నిరసన ఎల్కతుర్తి మూడు కూడాల చౌరస్తాలో నిరసన



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబర్22:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం.ఎల్కతుర్తి మండల నవభారత్ భవన నిర్మాణ సంక్షేమ మండలి అధ్యక్షులు. రేణిగుంట్ల సాంబయ్య బీసీ మైనారిటీ ఎస్టీ ఎస్సీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ జల్లి సారయ్య ఆధ్వర్యంలో బ్లాక్ కండువాళ్ళతో నిరసన ఎల్కతుర్తి మూడు కూడాల చౌరస్తాలో నిరసన తెలిపినారు.. భారత పార్లమెంట్ ఉభయసభల సమావేశాల్లో హోమ్ మినిస్టర్ అమిత్ షా . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అనుచిత వాక్యాలు చేసినందుకు తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో అమిత్ షాను వెంటనే ఎంపీగా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని వర్గాలను విద్యార్థి మేధావి కార్మిక కర్షక ప్రజా సంఘాల దళిత సంఘాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యం చేసి అమీషాను గద్ద దింపే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపినారు అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేసినా మోడీ అమిత్ షా కుట్రలు ఫలించినందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు దీనిలో భాగంగా చేసినారు వీరి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్న ప్రతివారికి జై భీములు తెలిపినారు.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుక్కముడి చంద్రావు.. వికలాంగుల సంక్షేమ మండలి మండల కన్వీనర్ అంబాల సంతోష్.. డ్రైవర్ స్ యూనియన్ ఎల్కతుర్తి మండల కన్వీనర్ అంబాల రవీందర్.. బహుజన నాయకులు బిక్షపతి ఎర్ర ప్రకాష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపువెంకటేష్..

## చలో కరీంనగర్ మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

### - రామ్ సారయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 22 హుజరాబాద్)



సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస హోటల్ లో జరగబోయే మాదిగల ఐక్య సంక్షేమ సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య పిలుపునిచ్చారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జాతి మొత్తాన్ని ఒకే వేదిక మీదకు తీసుకురావాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమావేశానికి అన్ని పార్టీలలోని నాయకులు అన్ని సంఘాలలోని నాయకులు మాదిగ జాతి బిడ్డలందరూ ఒకే వేదిక మీదకు వచ్చి జాతి యొక్క ఐక్యతను చాటుకొని భవిష్యత్తులో అభివృద్ధిని చేసుకునే దిశగా కలిసి ముందుకు సాగాలని ఆయన అన్నారు .రాష్ట్రంలో అతిపెద్ద కులంగా ఉన్నప్పటికీ ఐక్యత లేని కారణంగా నేడు అనేక రంగాల్లో అవమానాలు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ సంఘాన్ని అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకపోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## 25న రక్తదాన శిబిరం మట్ట మదన్ గౌడ్



వెల్దండ,డిసెంబర్,23(జనసముద్రం న్యూస్)ఈనెల 25న మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భం కుప్పగండ్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం 9:00 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ చైర్మన్ లయన్ మట్ట మదన్ గౌడ్ తెలిపారు,అలాగే యువకులు నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

### - ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ,డిసెంబర్,23(జనసముద్రం న్యూస్)ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు, ఆదివారంమండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన కాటిక ప్రమోద్ కుమార్ కి మంజూరైన 13,000 రూపాయల చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బాధ్యత కుటుంబానికి అందజేశారు,ఈ కార్యక్రమం లోకల్వ కుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కేశమల్ల కృష్ణ మరియు రాజ శేఖర్, ఆంజ నేయులు,అనిల్ కుమార్,విజయ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు



## కందుగుల గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### - హాజరైన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామంలో జయన్న ఫౌండేషన్ గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజరాబాద్ నియోజకవర్గంను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ తో కలిసి జిల్లా మంత్రులను సమన్వయం చేసుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. జయన్న ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా కంటి చూపు ప్రసాది స్తున్న జయన్న ఫౌండేషన్ కు ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



## మన ఊరు - మన కాంగ్రెస్ లో భాగంగా సి.సి రోడ్ల శంకుస్థాపన చేసిన ప్రణవ్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// డిసెంబర్ 22 హుజురాబాద్) మన ఊరు – మన కాంగ్రెస్ లో భాగంగా సి.సి రోడ్ల శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో పాల్గొన్న వొడితల ప్రణవ్. హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 25 లక్షల విలువగల సి.సి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్న హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఇచ్చిన మాట ప్రకారం గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని తెలియచేయడం జరిగింది.

## మీ పీఎఫ్ ఖాతాలో వడ్డీ వచ్చిందా? వెంటనే చెక్ చేసుకోండి

ఉద్యోగుల భవిష్యత్తు, ఆర్థిక భద్రత కోసం మినిస్ట్రీ ఆఫ్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ కింద ప్రతి ఉద్యోగికి పీఎఫ్ ఖాతాను ప్రారంభిస్తారు. జీతం నుంచి నిర్ణీత మొత్తం పెన్షన్ కింద జమ చేసి ప్రతి నెలా ఈ ఖాతాలో చేరుస్తారు. అయితే ఇందులో ఉద్యోగితో పాటు సంస్థ కూడా జీతంలో 12 శాతం జమ చేస్తుంది. ఇది తమ పీఎఫ్ ఖాతాలో జమ అయిందో లేదో ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం మంచిది.దేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ పథకాన్ని తీసుకొచ్చింది. నెలవారీ జీతం నుంచి 12 శాతం ప్రభుత్వం తీసుకుంటుంది. అలాగే ఉద్యోగి పని చేసే సంస్థ నుంచి కూడా అతని జీతంలో 12 శాతం తీసుకుంటుంది. అంటే ఉద్యోగి ఖాతా నుంచే కాకుండా కంపెనీలు కూడా అదే మొత్తాన్ని ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో జమ చేస్తాయి. ఉద్యోగులు తమ అవసరాల కోసం ఎప్పుడైనా ఈ డబ్బును ఉపసంహరించుకోవచ్చు, ఇది ఉద్యోగుల భవిష్యత్తు కోసం ఈ స్కీమ్‌కు జమ చేస్తారు. ఒక వేళ ఉద్యోగి తన పని జీవితంలో ఈ డబ్బును డ్రా చేయకపోతే, పదవీ విరమణ తర్వాత పెన్షన్‌గా తీసుకోవచ్చు. ఈ వ్యవధిలో మొత్తం డబ్బు పీఎఫ్? ఖాతాకు జమ చేయడమే కాకుండా దానిపై వడ్డీ కూడా ప్రభుత్వం చెల్లిస్తుంది.పీఎఫ్? మొత్తంపై ప్రభుత్వం వడ్డీని అందిస్తుంది ప్రతినెలా ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో డబ్బులు జమ అవుతుండగా,



## రూ.6000 వద్ద లభించే బెస్ట్ స్మార్ట్‌ఫోన్‌లు

ప్రస్తుతం మార్కెట్లో లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖరీదైన స్మార్ట్‌ఫోన్‌ల దగ్గర నుంచి రూ. 6వేలు ధర వద్ద లభించే ఫోన్‌ల వరకు ఉన్నాయి. ఈ కథనంలో ఆరువేల రూపాయల ధర వద్ద లభించే స్మార్ట్‌ఫోన్‌ల గురించి వివరంగా తెలుసుకుందాం.మార్కెట్లో అందుబాటులో ఉన్న 'ఇన్ఫినిక్స్ స్మార్ట్ 8' ధర కేవలం రూ.6,699 మాత్రమే. బ్యాంక్ కార్డులను ఉపయోగించి కొనుగోలు చేస్తే. ఇది రూ. 6వేలకు లభిస్తుంది. ఇందులో 3 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 6.6 ఇంచెస్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లే, రెండు కెమెరాలు మొదలైనవి ఉంటాయి. ఇది ఆక్టా కోర్ యూనిసోక్ T 606 ప్రాసెసర్ పొందుతుంది. రూ.6000 కంటే తక్కువ ధర వద్ద లభించే స్మార్ట్‌ఫోన్‌ల జాబితాలో ఐటెల్ ఆరా 05ఐ ఒకటి. ఇది 2 జీబీ ర్యామ్, 32 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ పొందుతుంది. యూనిసోక్ SC9863A1 ప్రాసెసర్ కలిగిన ఈ స్మార్ట్‌ఫోన్ 4000 ఎంఏహెచ్ బ్యాటరీ పొందుతుంది. దీని ధర రూ. 5749 మాత్రమే. మల్టిపుల్ కెమెరా ఆప్షన్స్ ఇందులో చూడవచ్చు. రూ.5669 వద్ద లభించే రెడ్‌మీ ఏ2 కూడా ఆరు వేల రూపాయల కంటే తక్కువ ధర వద్ద లభిస్తున్న స్మార్ట్‌ఫోన్‌లలో ఒకటి. ఆక్టా కోర్ ప్రాసెసర్ కలిగిన ఈ ఫోన్ 5000 ఎంఏహెచ్ బ్యాటరీ పొందుతుంది. ఇది 2 జీబీ ర్యామ్, 64 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ పొందుతుంది. 8 మెగాపిక్సెల్ డ్యూయెల్ కెమెరా సెటప్ ఈ స్మార్ట్‌ఫోన్‌లో లభిస్తుంది.

# విదేశీ విద్యా రుణాలు.. కీలకమైన 7 అంశాలు..



ఇటీవలి కాలంలో విదేశీ విద్యను కోరుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో విద్యా రుణాలకు కూడా డిమాండ్ నెలకొంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన విద్యా రుణాలను అందించే నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ ప్రక్రియలో కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో విద్యా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందు పరిగణనలోకి తీసుకోవాల్సిన 7 కీలకాంశాలపై అవగాహన కల్పించేందుకే ఈ కథనం.

మొత్తం ఖర్చులపై అవగాహన ఉండాలి: విద్యార్థులు విదేశీ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకున్నప్పుడు ట్యూషన్‌తో పాటు వసతి, జీవన వ్యయాలు, ప్రయాణ ఖర్చులు, బీమా, ఇతరత్రా అనుకోకుండా తలెత్తే ఖర్చులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. తద్వారా ఎంత రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనేది తెలుస్తుంది. అవసరానికి మించి తీసుకోవడం శ్రేయస్కరం కాదు. ఈ లెక్కలు వేసుకోవడానికి ఎడ్యుకేషన్ లోన్ ఈఎంఐ కాల్‌క్యులేటర్, కాలేజ్ కోర్స్ ఎక్స్‌పెన్సెస్ కాల్‌క్యులేటర్ వంటి టూల్స్ ఉపయోగపడతాయి. సమగ్ర పరిశోధన అవసరం: ఈ దశ పూర్తయ్యాక, అందుబాటులో ఉన్న వివిధ రుణాల ఆప్షన్లు, అర్హతలు, వడ్డీ రేట్లు, మంజూరు విధానాలు, తిరిగి చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు, సహ%-%రుణగ్రహీత అవసరాలు, హామీలు, ప్రాసెసింగ్ ఫీజులపై పరిశోధన

ఖర్చులన్నింటికీ సరిపోయేలా ఉండాలి: కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు సమగ్ర విద్యా రుణాలను అందిస్తున్నాయి. అంటే ట్యూషన్ ఫీజులు, ప్రయాణ ఖర్చులు, వసతి ఖర్చులు, లెర్నింగ్ డివైజెస్ కొనుగోలు, జీవన వ్యయాలు మొదలైన అన్నింటికీ ఉపయోగపడే విధంగా లోన్స్ ఇస్తున్నాయి. దీనివల్ల ఆర్థిక విషయాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా చదువు, కెరియర్‌పై దృష్టి పెట్టేందుకు వీలవుతుంది.

డాక్యుమెంటేషన్ ప్రధానం: విద్యార్థులు అవసరమైన అన్ని డాక్యుమెంట్ల చెక్‌లిస్ట్ తయారు చేసుకోవాలి. వాటన్నింటినీ సరిగ్గా సమర్పిస్తే సకాలంలో రుణాన్ని మంజూరు చేసే అవకాశాలు మెరుగుపడతాయి. వేల్యుయేషన్‌పై అవగాహన ఉండాలి: రుణ ప్రొఫైల్స్‌ను మదింపు చేసేందుకు విద్యార్థి%-%కేంద్రీకృత విధానాన్ని కొత్త తరం ఎన్‌బీఎఫ్‌సీలు అమలు చేస్తున్నాయి. సహ%-%రుణగ్రహీత ఆర్థిక నేపథ్యంపైనే ఆధారపడకుండా విద్యార్థి అకడమిక్ పనితీరు, ప్రవేశ పరీక్ష స్కోర్లు, ఎంచుకున్న కోర్సు .. యూనివర్సిటీ, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకోవాలి: ముందస్తు అప్రూవల్ ప్రక్రియను పూర్తి చేయడానికి, పత్రాలు తనిఖీ చేయడానికి, రుణాన్ని ఖరారు చేయడానికి ఆర్థిక సంస్థకు కొంత సమయం అవసరవుతుంది. సంస్థను బట్టి అప్రూవల్ ప్రక్రియ వివిధ రకాలుగా ఉంటుంది కాబట్టి వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయానికి రుణం మంజూరయ్యేలా చూసుకోవడానికి వీలవుతుంది.


స్మార్ట్ రీపేమెంట్ వ్యూహం ప్లాన్ చేసుకోవాలి: లోన్ తీసుకున్న తర్వాత నుంచి వడ్డీని కొంత కొంతగా కట్టుకుంటూ వెళ్లడం మంచిది. ఎందుకంటే గ్రేస్ పీరియడ్ ఉన్నప్పటికీ ఆ వ్యవధిలో వడ్డీ పడకుండా ఉండదు. ముందు నుంచి చెల్లించడం ప్రారంభిస్తే విద్యార్థులు ఆర్థికంగా మెరుగైన అలవాట్లను పెంపొందించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది.




న్యూఢిల్లీ: డెట్ మ్యూచువల్ ఫండ్స్‌కు అక్టోబర్‌లో డిమాండ్ ఏర్పడింది. ఏకంగా రూ.1.57 లక్షల కోట్లను డెట్ ఫండ్స్ ఆకర్షించాయి. సెప్టెంబర్ నెలలో ఇదే విభాగం నుంచి రూ.1.14 లక్షల కోట్లు బయటకు వెళ్లిపోగా, మరుసటి నెలలోనే పరిస్థితుల్లో పూర్తి మార్పు కనిపించింది.ముఖ్యంగా డెట్‌లో మొత్తం 16 కేటగిరీలకు గాను 14 విభాగాల్లోకి నికరంగా పెట్టుబడులు వచ్చాయి. దీంతో డెట్ ఫండ్స్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు (ఏయూఎం) 11 శాతం వృద్ధితో అక్టోబర్ చివరికి రూ.16.64 లక్షల కోట్లకు పెరిగాయి. సెప్టెంబర్ చివరికి ఇవి రూ.14.97 లక్షల కోట్లుగా ఉన్నట్టు మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో రియల్టీ జోరు!

**హైదరాబాద్‌లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దేశంలోని ఏడు మెట్రో నగరాల్లోని ఇళ్ల అమ్మకాల్లో హైదరాబాద్ వాటా 12 శాతంగా ఉంది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్(క్యూ3)లో నగరంలో 12,700 గృహాలు అమ్ముడుపోగా.. 13,900 యూనిట్లు సిద్ధం అయ్యాయి. క్యూ2తో పోలిస్తే విక్రయాలు 16 శాతం క్షీణించగా.. కొత్తగా సిద్ధమైనవి ఒక శాతం పెరిగాయని అనరాక్ తాజా అధ్యయనం వెల్లడించింది.గృహ విక్రయాల్లో పశ్చిమ హైదరాబాద్ హవా కొనసాగుతోంది.**



క్యూ3లో అమ్ముడైన ఇళ్లలో 53 శాతం వెస్ట్ జోన్‌లోనే జరిగాయి. ఆ తర్వాత నార్త్‌లో 28 శాతం, సౌత్‌లో 13 శాతం, ఈస్ట్‌లో 4 శాతం, సెంట్రల్ హైదరాబాద్‌లో ఒక శాతం విక్రయాలు జరిగాయి. నగరంలో అపార్ట్‌మెంట్ల చదరపు అడుగు ధర సగటున రూ.7,150లుగా ఉన్నాయి.

**లక్ష దాటిన ఇన్వెంటరీ..**

హైదరాబాద్‌లో తొలిసారిగా ఇన్వెంటరీ లక్ష యూనిట్లను దాటింది. ఈ ఏడాది మూడో త్రైమాసికం నాటికి నగరంలో 1.01 లక్షల గృహాల ఇన్వెంటరీ ఉంది. దేశంలోని ఇన్వెంటరీలో 18 శాతం నగరానిదే. అత్యధికంగా పశ్చిమ హైదరాబాద్‌లో 60 శాతం, నార్త్‌లో 25 శాతం ఇన్వెంటరీ ఉంది.

**3%-%5 శాతం ధరల వృద్ధి..**

నగరంలో మూడు నెలల్లో గృహాల అద్దెలు 1%-%4 శాతం, అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగుకు ధరలు 3%-%5 శాతం మేర పెరిగాయి. ఆదిభట్లలో చ.అ. ధర సగటు రూ.4,650, ఎల్బీనగర్‌లో రూ.6,800, మియాపూర్‌లో 6,700, కొండాపూర్‌లో రూ.8,600, గచ్చిబౌలీలో రూ.8,900లుగా ఉన్నాయి. ఇక అద్దెలు డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్‌లకు నెలకు ఆయా ప్రాంతాల్లో రూ.14 వేల నుంచి రూ.42 వేలుగా ఉన్నాయి.



# మ్యూచువల్ ఫండ్ ఎంపిక ఎలా?

ఒక మ్యూచువల్ ఫండ్‌ను దీర్ఘకాలానికి ఎంపిక చేసుకునే సమయంలో గత పనితీరుపై ఆధారపకుండా.. చూడాల్సిన ఇతర అంశాలు ఏవి? %-% వినుత్ రాయ్ కేవలం గత పనితీరుపైనే ఆధారపడడం తప్పుదోవలో పయనించడమే అవుతుంది. ఏదైనా ఒక మ్యూచువల్ ఫండ్ 100 శాతం రాబడులు ఇచ్చిందంటే, అంతకంటే ముందుగానే ఆ పథకంలో ఇన్వెస్ట్ చేసిన వారికి అది విలువ సమకూర్చినట్టు అవుతుంది. కొత్తగా అదే పథకంలో ఇన్వెస్ట్ చేసే వారికి గత పనితీరు కేవలం ఒక సూచికే అవుతుంది. అంతేకానీ భవిష్యత్ రాబడులకు హామీ కాదు. ఒక మ్యూచువల్ ఫండ్ గత పనితీరు అన్నది మార్కెట్ల ఎత్తు, పల్లాల్లో ఎలా పనిచేసిందో తెలుసుకునేందుకు ఉపకరిస్తుంది.కొన్ని ఫండ్స్ నష్టాల నుంచి కోలుకోవడానికి చాలా సమయం పట్టొచ్చు. కొన్ని వేగంగా కోలుకుంటాయి. దీనికి కారణం అంతర్గతంగా అవి పెట్టుబడులకు ఎంపిక చేసుకున్న కంపెనీలే. కనుక ఒక ఫండ్‌ను ఎంపిక చేసుకునే ముందు.. పోటీ పథకాలతో పోల్చి చూస్తే పనితీరు ఎలా ఉందన్నది విశ్లేషించాలి. అదే విభాగం సగటు పనితీరు, ఆ విభాగంలోని పోటీ పథకాలతో పోల్చితే మధ్య, దీర్ఘకాలంలో రాబడులు ఎలా ఉన్నాయన్నది పరిశీలించాలి. స్వల్పకాల రాబడులు అంత ఉపయోకరం కాదు. నిర్ణీత కాలంలో పథకంలో రాబడులు స్థిరంగా ఉన్నాయా? అని కూడా చూడాలి. బుల్ మార్కెట్లలో నిదానంగా ర్యాలీ చేసి, మార్కెట్ కరెక్షన్లలో తక్కువ నష్టాలకు పరిమితం చేసే విధంగా పథకం సామర్థ్యాలు ఉండాలి. అలాంటప్పుడు ఆ పథకం రాబడుల పరంగా నిరాశ మిగల్చదు. ఫండ్ మేనేజర్ ట్రాక్ రికార్డు (పనితీరు) కూడా పరిశీలించాలి.పథకం పనితీరు ఫండ్ మేనేజర్ ప్రతిభ వల్లే అయితే, సదరు ఫండ్ మేనేజర్ రాజీనామా చేసి వెళ్లిపోతే అది ప్రతికూలంగా మారొచ్చు. అంతేకాదు ఇన్వెస్టర్ వ్యవహార శైలి కూడా దీర్ఘకాల రాబడులను ప్రభావితం చేస్తుంది. మార్కెట్ల పతనాల్లో ఆందోళన చెందకుండా, పెట్టుబడుల విధానానికి కట్టుబడి ఉండాలి. మార్కెట్ ఉత్థాన పతనాల్లోనూ క్రమం తప్పకుండా ఇన్వెస్ట్ చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

## ఆ పథకాల్లో పెట్టుబడితో లాభాల పంట..ది బెస్ట్ ఈటీఎఫ్‌లు ఇవే

మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. అత్యధిక రాబడి కోసం ప్రతి ఒక్కరూ వీటిలో ఇన్వెస్ట్ చేస్తున్నారు. కొంచెం రిస్క్ ఉన్నా దీర్ఘకాలంలో ఆదాయం బాగా వచ్చే అవకాశం ఉంది. స్టాక్ మార్కెట్ ఎప్పుడూ ఒడిదొడుకులకు గురవుతూ ఉంటుంది. పథకాల్లో పెట్టుబడితో లాభాల పంట..ది బెస్ట్ ఈటీఎఫ్‌లు ఇవే..!బంగారం, వెండి ఎక్స్ఛేంజ్ ట్రేడెట్ ఫండ్స్ (ఈటీఎఫ్) పెట్టుబడిదారులకు లాభాలను అందిస్తున్నాయి. దీంతో ఎక్కువమంది వీటిలో ఇన్వెస్ట్ చేస్తున్నారు. కమోడిటీ ఆధారిత గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్ లు 2024లో వరుసగా 20 శాతం, 19.66 శాతం సగటు రాబడిని అందించాయి. గోల్డ్ ఈటీఎఫ్ లలో హెచ్ డీఎఫ్ సీ ముందు వరుసలో కొనసాగుతోంది. ఈ ఏడాది దాదాపు 20.30 శాతం రాబడిని అందించింది. ఇన్వెస్కో ఇండియా 20.29, ఎల్ఐసీ ఎంఎఫ్ 20.25, మీరా అసెట్ 20.08, ఐసీఐసీఐ 20.07తో తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇక ఎస్బీఐ గోల్డ్ ఈటీఎఫ్ 19.94 శాతం రాబడిని అందించింది. మార్కెట్ లో ప్రస్తుతం 17 రకాల వెండి ఈటీఎఫ్ లు కొనసాగుతున్నాయి. వాటిలో హెచ్ డీఎఫ్ సీ సిల్వర్ ఈటీఎఫ్ 22.02 శాతం అత్యధిక రాబడిని అందించింది. నిప్పన్ ఇండియా 20.03, ఆదిత్య బిర్లా ఎస్ఎల్, యాక్సిస్, ఐసీఐసీఐ ప్రూ 20.01 చొప్పున, మీరా అసెట్ 20.0 శాతంతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి.2024లో గోల్డ్, సిల్వర్ ఈటీఎఫ్ దాదాపు ఒకే రకమైన రాబడిని పెట్టుబడిదారులకు అందించాయి. వీటిలో దేనిలో పెట్టుబడి పెడితే మంచిదనే సందేహం నెలకొంది. ఈ నేపథ్యంలో నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పోగు చేసుకుంటున్నాయి. దీంతో బంగారం ధరలు గణనీయంగా పెరుగుతూ పోతున్నాయి. మరోవైపు వెండి వినియోగం విపరీతంగా పెరిగింది. దీంతో డిమాండ్ కు అనుగుణంగా వెండి ధరలు పరుగులు తీస్తున్నాయి. ఈ ఏడాది ప్రపంచంలో రాజకీయ అనిశ్చితి నెలకొంది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా భయానక వాతావరణం నెలకొంది. ఈ సమయంలో బంగారంపై పెట్టుబడులు ఎంతో సురక్షితమని ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా చైనా బంగారం నిల్వలను పెంచుకుంటూ పోతోంది. దీంతో ఈ ఏడాది దీనిపై ఆదాయం బాగుంది. అలాగే వెండికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. సెమీ కండక్టర్ చిప్స్ లో దీని వాడకం పెరిగింది. కాగా. .గోల్డ్ ఈటీఎఫ్ లు చాలా కాలంగా మార్కెట్ లో ఉన్నాయి. కానీ వెండి ఈటీటఎఫ్ లు మాత్రం 2022లో మార్కెట్ లోకి ప్రవేశించాయి.